# సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలి

## ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు




**వనపర్తి–నవభూమి :** సమాజ పరివర్తనలో విద్య అగ్రభాగాన ఉంటుంద ని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి జూపల్లి, ప్రణాళికా సం ఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్‌సురభి అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులుంటే.. వీరిలో కేవలం 22 లక్షల మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. రూ.లక్షల ఫీజులు, అరకొర చదువులున్న ప్రైవేట్ కంటే.. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుందన్నారు. మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమై వారిని చైతన్యం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకొచ్చారని కొనియాడారు.ఆయనను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ ఆదర్శ్‌సురభి మాట్లాడుతూ జిల్లాలో 500 పాఠశాలలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.13.50 కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. అనంతరం జిల్లాలోని 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అవార్డులను అందజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో గోవిందరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు వరప్రసాద్‌రావు, రవిప్రసాద్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసరావు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**గద్వాల–నవభూమి :** బాలలను విద్యావంతులుగా తీర్చిదిద్దు తున్న ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. విద్యార్థుల అభివృద్ధి, వారి భవిష్యత్తును తీర్చిద్దడంలో ఉపాధ్యా యుల పాత్ర అత్యంత కీలకమన్నారు. మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు ఐదుగురు విద్యార్థులను దత్తత తీసు కుని వారి ఉన్నతికి కృషి చేయాలన్నారు. బాలలు ప్రాథమిక దశ నుంచి పౌరులుగా ఎదిగే వరకు ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ వెలకట్టలేని దన్నారు. నేటితరం ఉపాధ్యాయులు ఆధునిక సాంకేతికలను ఉపయోగిస్తూ మరింత మెరుగైన బోధన సాగించేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు రూ.60 లక్షలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు రూ.75లక్షలు, రేవులపల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు రూ.50లక్షలు, బూరెడ్డిపల్లి ఎంపీపీఎస్‌కు రూ.30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు గురుతర బాధ్యత పోషిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయులు జీవితాన్ని అందిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందించారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ నల్ల హనుమంతు, అధికారులు పాల్గొన్నారు.

# భారీగా నల్లబెల్లం పట్టివేత







నవభూమి
పాలమూరు
అనుబంధం
07 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

## కొందరికి మోదం

# కొందరికి ఖేదం

**వనపర్తి–నవభూమి :** వనపర్తి మునిసి పల్ సాధారణ సమావేశం కొందరికి మోదం.. మరి కొందరికి ఖేదంగా మారింది. గురువారం వనపర్తి మునిసిపల్ సాధారణ సమావేశం చైర్మన్ పుట్టపాకల మహేష్ అధ్యక్షతన మునిసిపల్ కార్యాలయంలో జరిగింది. 25 అంశాలతో రూపొందించిన ఎజెండాను అకౌంట్ అధికారి కృష్ణయ్య చదివి వినిపించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యు లు ఎజెండా పూర్తిగా తప్పుగా తయారు చేశారని మండిపడ్డారు. కార్యాలయంలో కుర్చీలు కొనుగోలు చేయడానికి ఏకంగా రూ.8 లక్షలు మూత్రశాలల మరమ్మతుకు రూ. 5 లక్షలు, బ్లీచింగ్ పౌడర్, సున్నం కొనుగోలు, వాటర్ సెక్షన్‌లో మైనర్ రిపేర్‌లు చేయ డానికి లక్షలు వెచ్చించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే ఒక్క కాంట్రాక్టర్ పేరుపై లక్షల రూ పాయల అవినీతికి పాల్పడ్డారంటూ సమావేశం దృష్టి కి తీసుకొచ్చారు. సమావేశం ప్రారంభమైన కొద్ది సేప టికే బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ తదితరులు వాకౌ ట్ చేశారు.

**మెజారిటీ సభ్యులతో ఆమోదం..**

మునిసిపాలిటీలో ప్రతీ నెల జరగాల్సిన సాధారణ సమావేశంలో భాగంగా ఆగస్టు నెలకు సంబంధించిన సమావేశం గత నెల 31న నిర్వహించాల్సి ఉండగా వర్షాలు, శ్రావణ శనివారం అంటు మెజారిటీ సభ్యులు సమా వేశానికి హాజరు కాలేదు. దీంతో సమావేశాన్ని వాయిదా వేసిన కమిషనర్ పూర్ణచం దర్ అదే సమావేశాన్ని తిరిగి గురువారం నిర్వహిం చారు. ఈ సమావేశం నిర్వహణలో భాగంగా పలు ప్రజా సమస్యలతో రూపొందించిన 25 ఎజెండా అంశాలను బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తిరస్కరించి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌తో కలిపి 21 మంది కౌన్సిల్ సభ్యులు ఎజెండా అంశాలను ఆమోదించారు.

**కమిషనర్ సరెండర్..**

వనపర్తి మునిపిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న పూర్ణచందర్ సకాలంలో కార్యాలయం లో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండటం లేదని, కౌన్సిల్ సభ్యులు ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులోకి రావడం లేదని, ప్రతినిత్యం కలెక్టరేట్ చుట్టు ప్రదక్షిణ చేస్తున్నాడని అధికార పార్టీ కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ కలుగజేసుకుని ఇలాంటి కమిషనర్‌తో పరిపాలన సాగించలేమని తెగేసి చెబుతూ వెంటనే సీడీఎంఏకు సరెండర్ చేద్దామని తీర్మానం ప్రవేశ పెట్టారు. దీంతో మెజారిటీ కౌన్సిల్ సభ్యులు కమిషన ర్ పూర్ణచందర్‌ను సరెండర్ చేస్తున్నట్లు సీడీఎంఏకు, అదనపు లోకల్ బాడీ కలెక్టర్‌కు సంతకాలు చేసి పంపించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బాపని పల్లి వెంకటేష్, బ్రహ్మాచారి, సత్యంసాగర్, విభూది నారాయణ, నక్క రాములు, జంపన్న యాదవ్, ఏర్పుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**అవినీతి బయటపడుతుందనే వాకౌట్**

నాలుగేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునిసిపాలిటీని లూటీ చేశారని, మీ అవినీతి ఎక్కడ బయటపడుతుందోననే భయంతోనే కౌన్సిల్ సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోయారని మునిసిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ బీఆర్ఎస్ కౌన్సిలర్లపై ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చైర్మన్, వైస్ చైర్మన్ హోదాలో ఉన్న గత బీఆర్ఎస్ సభ్యులు మునిసిపాలిటీని పూర్తిగా భ్రష్టుపట్టించారని, నేడు ఏమి ఎరుగని సుద్దపూసల్లా అవినీతి గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నాలుగేళ్లపాటు పరిపాలన సాగించిన బీఆర్ఎస్ నాయకుల పుణ్యమా అని కార్యాలయంలో కనీస సౌకర్యాలు లేవని, కార్యాలయానికి ఎవరైన వస్తే కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా చేశారని ఆరోపించారు. మునిసిపల్ కార్యాలయానికి పైపై మెరుగులు దిద్దడానికి, డోర్ కాటన్స్, కుర్చీల కోసం అప్పట్లో రూ. 60 లక్షలు లూటీ చేసిన ఘనులు మీరే అని అన్నారు. ఆనాటి మీ అవినీతిని ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ పాలన సాగిస్తున్నామని, గురివింద నీతులు మాని ప్రజల కోసం పని చేయాలన్నారు. వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఏమాత్రం పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు కనీసం కౌన్సిల్ సమావేశంలోనైనా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అందరం ఆశించామని తెలిపారు. కానీ ప్రజల సమస్యలు అంటే బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఏమాత్రం పట్టడం లేదనేది తేటతెల్లం అయిందన్నారు. సమావేశలో కౌన్సిలర్లు వెంకటేష్, సత్యంసాగర్, నారాయణ, నక్క రాములు, భాషానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌కు పితృవియోగం



**చిన్నచింతకుంట-నవభూమి:** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డికి పితృ వియోగం కలిగింది. కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఎమ్మెల్యే తండ్రి కృష్ణారెడ్డి గురువారం ఉదయం కన్ను మూశారు. విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృష్ణారెడ్డి స్వగ్రామం దమాగ్నాపూర్‌కు తరలివచ్చారు. ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే, ఆయన కుటుం బ సభ్యులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మక్తల్, జడ్చర్ల, గద్వాల ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మె ల్యేలు కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, సరితా తిరుపతిరెడ్డి, మిథున్‌రెడ్డిలతో పాటు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పరామర్శించారు. సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి.

# మహిళా భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికారమెందుకు




**మహబూబ్‌నగర్-నవభూమి :** తెలంగాణాలో మహిళా భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికారమెందుకని.. రోజుకో రేప్, గంటకో అఘాయిత్యం ఇదేనా మార్పు అని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసి ఆడబిడ్డపై ఆగస్టు 31న జరిగినటువంటి అత్యాచారం, ఆపై హత్యాయత్నాన్ని నిరసిస్తూ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికార మెందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. మహిళపై జరిగింది హత్యాచారమే అని కుటుంబ సభ్యులు మీడియా సాక్షిగా చెప్పినా ప్రభుత్వం పక్కదోవ పట్టించే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. తక్షణమే నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచారం, హత్యాయత్నం కేసులు నమోదు చేసి ఉరిశిక్ష విధించి, బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయశ్రీ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాదయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, మహిళామోర్చా నాయకురాలు బాలకృష్ణమ్మ, వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, వివిధ మండలాల మహిళా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కేసరి సముద్రంలో నీటి కుక్కల సంచారం

**కందనూలు-నవభూమి :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సము ద్రంలో నీటి కుక్కలు గురువారం సాయంత్రం ప్రత్యక్షమయ్యాయి. వీటి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షానికి చేపలను తింటూ కేసరి సముద్రంలో తిరుగుతూ గురువారం సాయంత్రం చెరువు పరిసర ప్రాంతంలో సంచరించాయి.

# అంచనాలకు అందని నష్టం



**మహబూబ్‌నగర్-నవభూమి:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల (పీఆర్ఎల్ఐ)లో భాగంగా నిర్మిస్తున్న వట్టెం పంప్‌హౌస్ నీట మునిగింది. కాగా, ఈ మునకకు సంబంధించి షాకింగ్ విషయాలు బయటకొస్తున్నాయి. కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యమే పంప్‌హౌస్ ము నకకు కారణంగా తెలుస్తున్నది. సుమారు 20 కిలోమీటర్ల మేర నిర్మించిన సొరంగాల్లో 35 లక్షల క్యూసెక్కుల నీరు చేరిందని అంచనా. ఇంత పెద్ద ఎత్తున నీరు చేరుతున్నా.. ఇటు కాంట్రాక్టర్లు, అటు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నది. నిండా మునిగాక అధికారులు చర్యలు చేపట్టడం వెనుక ఉన్న మతలబేమిటో అర్థం కావడం లేదు. పీఆర్ఎల్ఐని ప్రభు త్వం పట్టించుకోకపోవడం వల్లే అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**ఇదీ జరిగింది..**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాగర్‌కర్నూల్ జిల్లా నాగనూలు, కుమ్మెర చెరువులు ఉప్పొంగాయి. దీంతో వట్టెం రిజర్వాయర్‌కు రెండు వైపుల నుంచి సొరంగాల్లోకి వరద చేరింది. ఈ నీరంతా టన్నెళ్ల నుంచి సర్జిపూల్‌లోకి రావడంతో వేగంగా నిండింది. అయితే, ఈ నీటిని అడ్డుకునేందుకు గేట్లు లేకపోవడంతో నీటిమట్టం పెరిగి పంప్‌హౌస్‌లోకి మళ్లింది. పంప్‌హౌస్‌లో రెండు అంతస్తులు నీట మునిగి మోటర్లలో చేరి నీళ్లు ఊబికి వచ్చాయి. పెద్ద ఎత్తున నీరు రావడంతో సోమ, మంగళవారాల్లో మోటర్లు బిగిస్తున్న బీహెచ్ఈఎల్ కంపెనీ టెక్నికల్ సిబ్బంది గమనించి అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలుస్తున్నది. దీంతో అధికారులు ఉన్న కొద్దిమంది సి బ్బందిని బయటికి పంపించేశారు. అయితే, అప్పటికే నష్టం జరిగిపోయింది.

**భారీ ఎత్తున నష్టం..**

నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం పంప్‌హౌస్ నీట ము నగడంతో భారీ ఎత్తున నష్టం వాటిల్లినట్లు సమాచా రం. అయితే, ఈ విషయంపై ఇటు అధికార యం త్రాంగం కానీ అటు కాంగ్రెస్ సర్కార్ కానీ స్పందించడం లేదు. సొరంగాల్లో ఉన్న మిషనరీతోపాటు సర్జిపూల్, పంప్‌హౌస్‌లలో ఉన్న సామగ్రి కూడా నీటమునిగింది. కేసీఆర్ సర్కార్ మారాక.. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు అనుగుణంగా పనులు చేపడుతున్నారు. దీంతో పర్యవేక్షణ లేక అంచనాలకు అందని నష్టం వాటిల్లింది.

**ముందే పసిగట్టిన కాంట్రాక్టర్..**

పీఆర్ఎల్ఐలో భాగంగా పనులు చేపడుతున్న మెగా కంపెనీ.. వట్టెం పంప్‌హౌస్, రిజర్వాయర్ పనులను సబ్ కాంట్రాక్టర్‌కు అప్పగించింది. ఏదుల నుంచి వట్టెం వరకు సుమారు 25 కిలోమీటర్ల సొరంగ మార్గం ఉన్నది. వట్టెం పంప్‌హౌస్‌కు వచ్చే సొరంగమార్గాల సమీపంలో అనేక చెరువులు, కుంటలు ఉన్నాయి. సొరంగాల్లోని రాళ్లను బయటకు తీసేందుకు.., లోపలికి వెళ్లేందుకు అనేకచోట్ల మార్గాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో భా గంగానే నాగర్‌కర్నూల్ సమీపంలోని నాగనూలు, శ్రీపురం గ్రామాల మధ్యలో కూడా సొరంగమార్గం ఉన్నది. అయితే, ఇటీవల కురిసిన వర్షాలకు నాగనూల్ పెద్ద చెరువు ఉప్పొంగింది. చెరువు వెనుక భాగంలోనే సొరంగ మార్గం ఉన్నది. చెరువుకు అడ్డంగా ఉన్న కట్ట తెగిపోవడంతో నీళ్లన్నీ సొరంగంలోకి వెళ్లాయి. ఈ విషయాన్ని అక్కడ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు గుర్తించారు. కానీ, సమాచారం ఇవ్వకపోవడంతో భారీ నష్టానికి దారితీసింది. వర్షం అంతకంతకూ పెరిగి భారీగా వరద రావడంతో.. సొరంగమార్గాల్లోకి ఒక్కసారిగా నీరు వచ్చిచేరింది. వట్టెం సర్జిపూల్‌లోకి వచ్చిన నీరంతా కుమ్మెర చెరువుకు చెందినవని అధికారులు భావించారు. హుటాహుటిన అక్కడికి వెళ్లి నీటికి అడ్డుకట్ట వేశారు. అయి నా ఇంకా నీళ్లు వస్తుండడంతో ఎక్కడి నుంచి వస్తు న్నాయని ఆరా తీసేలోగా నష్టం జరిగిపోయింది. నా గనూల్ చెరువు నుంచి భారీగా వరద వస్తున్న విషయాన్ని అధికారులకు కాంట్రాక్టర్ సమాచారం ఇవ్వకపోవడంతో భారీ ఆస్తి నష్టానికి దారి తీసింది. ఇది లా ఉండగా, నీటిని బయటకు తీసేందుకు భారీ మో టర్లను సిద్ధం చేస్తున్నారు. నీళ్లను తీడేందుకు కనీసం నెల పట్టే అవకాశం ఉంద ని ఓ అధికారి వివరించా రు. ఆరు చోట్ల డీవాటరింగ్‌కు ఏర్పాట్లు చేశారు.

**పట్టించుకోని మంత్రి, ఎమ్మెల్యేలు..**

పంప్‌హౌస్ మునిగిపోవడంలో అధికారుల నిర్లక్ష్యం ఉన్నా.. జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యే లు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది. ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగినా కాంగ్రెస్ సర్కార్ పట్టనట్లు వ్యవహరిస్తున్నది. కనీసం వట్టెం పంప్‌హౌస్‌ను పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులెవరూ రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా.. వట్టెంపై రాజకీయాలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్, పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**నీటి ప్రవాహానికి అడ్డుకట్ట..**

పాలమూరు ప్రాజెక్టు పరిధిలోని వట్టెం రిజర్వాయర్ పంప్‌హౌస్‌ను వరద ముంచెత్తడానికి కారణం అధికారుల స్వయంకృతాపరాదమే అన్న ఆరోపణ లు వినిపిస్తున్నాయి. వరద నీరు టన్నెల్లోకి వెళ్లకుం డా ముందస్తు చర్యలు చేపట్టి ఉంటే ఇంత ప్రమా దం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంగళవారం విషయం తెలుసుకొన్న ఇంజినీరింగ్ అధికారులు చెరువు నుంచి వచ్చే వరద కు అడ్డుకట్ట వేసే పనిలలో నిమగ్నమయ్యారు. శ్రీపు రం శివారులో ఉన్న సొరంగం వద్ద పెద్దపెద్ద రా ళ్ళ అడ్డం వేసి రక్షణ గోడను ఏర్పాటు చేసి ప్రవాహా న్ని అడ్డుకొనే పనులు ముమ్మరం చేశారు. పూర్తిస్థాయి లో నీటి రాకను నిలిపివేస్తేనే డీవాటరింగ్‌కు మా ర్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# మద్దిమడుగుకు ఘనమైన చరిత్ర

**అమ్రాబాద్-నవభూమి :** నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామికి ఘనమైన చరిత్ర ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. గురువారం ఆలయ పాలక మండలి చైర్మన్‌గా దేశవత్ రాములు నాయక్, 12 మంది పాలక మండలి సభ్యులకు ఆలయ ఆవరణలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నల్లమల ప్రాంతంలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం కొత్తగా ఏర్పాటయిన పాలక మండలి ఆ?ధ్వర్యంలో తక్షణమే నిర్ణయాల తీసుకుని ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావివ్వరాదని సూచించారు. మద్ది మడుగు ఆలయాన్ని కేంద్రంగా చేసుకుని ఈ ప్రాం తంలో పలు చోట్లకు పర్యాటకులను తీసుకెళ్లేందుకు ప్రత్యేక మినీ బస్సులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఈ ప్రాంతం టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణానదిపై వంతెన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను త్వరలోనే కలిసి కోరుతామన్నారు. అప్పర్ ప్లాట్ ప్రాంతానికి సాగునీరు అందించడంతో పాటు ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శక్తి వంచన లేకుండా అమలు చేయనున్నట్లు వివరించారు. మద్దిమడుగు పేరును త్వరలో మద్దిపట్నంగా, ఈగలపెంట, దోమలపెంటలను విష్ణుగిరి, బ్రహ్మగిరిలుగా పేరు మార్పు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాలక మండలి చైర్మన్, సభ్యులను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈవో రంగాచారి, అచ్చంపేట మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, గణేష్, హరినారాయణగౌడ్, మల్లికార్జున్, లింగం, బాల్ లింగంగౌడ్, నరహరి తదితరులున్నారు.

